

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 19 నవంబర్ 2025 | 7 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


### పది ఫలితాలలో

# ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
## - విద్యా శాఖ పనితీరుపై సుదీర్ఘ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ పనితీరుపై ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలతో కలెక్టర్ మంగళవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఒక్కో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల వారీగా నిర్వహణ తీరు, ఆయా బడులలో నెలకొని ఉన్న స్థితిగతులు, కొనసాగుతున్న బోధన తీరు, అవసరమైన సదుపాయాల కల్పన తదితర అంశాల గురించి చర్చిస్తూ దిశానిర్దేశం చేశారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెచ్.ఎం, ఏ.ఈలతో కూడిన కమిటీలు పాఠశాలను సందర్శించి, సమగ్ర వివరాలతో రూపొందించిన నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వీక్షిస్తూ, సమస్యల పరిష్కారం విషయమై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతిలో (మిగతా 2లో)





### మహిళ సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని

# సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రం లోని శాబ్దిపూర్ గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించారు.కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని కలెక్టర్ అభినందిం చారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయ ంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 76 మంది రైతుల నుండి మొత్తం 3,142 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సేకరించిన ధాన్యాన్ని 13 లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు మండల అధికారులు పేర్కొన్నారు. అందులో 9 ట్రక్ షీట్‌ల ఎంట్రీలు ట్యాబ్ లో పూర్తయ్యాయని మిగిలిన 4 ట్రక్ షీట్లకు సంబంధించిన ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల (మిగతా 2లో)

### దేశ భవిష్యత్తు తరగతి

# గదులలో నిర్మితమవుతుంది

## - జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు

**సూర్య పెద్ద కొడప్గల్**

2లో



### పోలీసులు ప్రజల అవసరాలకు

# అనుగుణంగా పని చేయాలి



- డయల్ -100 కాల్స్ కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది వెంటనే స్పందించాలి

- దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో

# ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం

## - అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం
## - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తన లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని తాండూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండలంలో మంజూరైన 60 కళ్యాణ లక్ష్మి, 3 షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి చేందెలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, కొత్త రేషన్ కార్డులను, స్వంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకుంటుందని (మిగతా 2లో)



# పది' ఫలితాలలో ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడాలి

(మొదటి పేజి తరువాయి)

అత్యుత్తమ ఫలితాలు నమోదు అయ్యే లా ప్రతి పాఠశాలలో ప్రణాళికాబద్ధంగా విద్యను బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుక బడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా గైర్హాజరు అయితే, అదే రోజు సాయంత్రం లోపు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి పిల్లలను రెగ్యులర్ గా బడికి పంపాల్సిందిగా కోరాలన్నారు. వయోజన విద్య విషయంలోనూ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లాలో 59వేల మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వీలుగా 5900 మంది విద్యా వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. ఒక్కో వాలంటీర్ 10 మందికి విద్యను నేర్పిస్తారని అన్నారు. కాగా, పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్ ను నిబంధనలు పాటిస్తూ డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట ఫర్నీచర్ మరమ్మతులు చేయించాలని, ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. పెండింగ్లో ఉన్న సివిల్ వర్క్స్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, ఇంటర్నెట్ సదుపాయం సమకూర్చుకోవాలని సూచించారు. తగిన పుస్తకాలతో లైబ్రరీ, రీడింగ్ కార్నర్ లు ప్రతి బడిలో ఉండాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో లోటుపాట్లకు తావులేకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, భోజన ఏజెన్సీల నిర్వాహకులకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు జరిపించాలన్నారు. మధ్యాహ్న భోజనం సరుకులు, ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో తనిఖీలు చేయించాలని సూచించారు. ప్రతి బడిలో కిచెన్ గార్డెన్ల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని అన్నారు. శత శాతం ముఖ గుర్తింపు విధానం(ఎఫ్.ఆర్.ఎస్) ద్వారానే ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు నమోదు జరగాలని, ఆధార్ కార్డు లేని విద్యార్థులను గుర్తించి వారికి బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించి, ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేయించాలని, ప్రతి విద్యార్థికి సంబంధించిన అపార్ జెనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ, పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక%శీ%గా సందర్శించి స్టేషన్ రికార్డ్సను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను స్టేషన్ పరిసరాలను పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోఈ సంద ర్భంగాసిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్పరిధిలోని రౌడీ, సస్పెక్ట్ ల ఫోటో లను చూపిస్తూ అందరు వీళ్ళను గుర్తు పట్టగలరా లేదా అని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ - 100 కాల్స్ కు వెంటనే



స్పందించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర దేవునిపల్లి ఎస్సైకి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ ఏమైనా రాజేష్ చంద్రసమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రాపర్ గా బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి అన్నారు, సిబ్బంది వారికి కేటాయించిన గ్రామలకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించాలి అదేవిధముగా తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై, మూడ నమ్మకాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి చైతన్య రెడ్డి, కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్ దేవునిపల్లి ఎస్హెచ్వో రంజిత్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## బస్సును ఢీ కొట్టిన ట్రాలీ ఆటో..

**- డ్రైవర్ కు తీవ్ర గాయాలు..**

**సూర్య- నవీపేట్**



బైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిజామాబాద్ నుండి బైంసా వెళుతుండగా మంగళవారం మార్గమధ్యలో మండలంలో గల యంచ గ్రామంలో పెయింట్ లోడ్ తో వెళ్తున్న ట్రాలీ ఆటో డ్రైవర్ నాగరాజు అతివేగం, అజాగ్రత్తగా ఆటోను నడపడంతో వెనుక నుండి బస్సును ఢీ కొట్టింది. బస్సు వెనుక భాగం దెబ్బతినడంతో పాటు ఆటో ఇరుక్కుపోయింది. ఆటో డ్రైవర్ నాగరాజుకు తీవ్ర గాయాలు అయ్యాయి. జెసిబి సహాయంతో గ్రామస్తులు బస్సు నుండి ట్రాలీ ఆటోను వేరు చేసి తీవ్ర గాయాల పాలైన ఆటో డ్రైవర్ ను 108 అంబులెన్సులో జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ మన్సూర్ ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపతి తెలిపారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం

**సూర్య కమ్మర్ పల్లి**



సిరిసిల్ల జిల్లా నుండి బయలుదేరి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులను కలిసి వారి కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంగళవారం బాల్కొండ నియోజకవర్గం,కమ్మర్ పల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు.ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కేటీఆర్ కు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్,గడ్డం స్వామి,మైలారం సుధాకర్,కొండకంటి నరేందర్ బాల్కొండ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్దే లక్ష్యం - పోచారం

**సూర్య బాన్సువాడరూరల్**

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాపాలన సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారుడు,బాన్సువాడ నియోజక వర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.బాన్సువా డ నియోజకవర్గం రుద్రూర్ మండ లం లోని రాణంపల్లి గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసారు. 50 లక్షల వ్యవంతో రాణంపల్లి నుండి లింగంపల్లి వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు కాసుల అంజవ్వ హన్మాండ్లు ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేసి వారికి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాపాలన సాగుతుందని, ఇళ్లు లేనివారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,గ్రామాలలో సీసి రోడ్డు తోపాటు ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుకు శ్రీకారం చుట్టిందని, ప్రతి గ్రామం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీష్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

(మొదటి పేజి తరువాయి)

వరకు ఆదా అవుతుందని రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా చిన్ని పోయడం (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు. ఇలాంటి పారదర్శకమైన, విశ్వసనీయమైన విధానంతో పనిచేస్తున్న శాబ్దిపూర్ ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ఇతర కేంద్రాలు ఆదర్శంగా తీసుకోవాలి అని కలెక్టర్ సూచించారు. పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు.

**- ఐకేపీ కేంద్రాల్లో ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు, నాణ్యతకు హామీ**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. ఈ క్రమంలో ఐకెపి (%×ఖ%) కేంద్రాలు పంట సేకరణలో పారదర్శకత, నాణ్యత, రైతు లాభానికి ప్రాముఖ్యతనిస్తూ ఆధునిక సౌకర్యాలను అందిస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా 196 ఐకెపి కేంద్రాల్లో పాడి క్లీనర్ల (Paddy Cleaners) సహాయంతో వరి ధాన్యాన్ని శుభ్రపరచి తూకం వేసి మిల్లర్లకు పంపించే ప్రక్రియ మరింత వేగవంతం అయింది. ఐకెపి కేంద్రాల్లో తూకం పూర్తి అయిన వెంటనే ధృవీకరించిన పరిమాణం ప్రకారం రైతుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ అవుతున్నాయి. ఇప్పటి వరకు సేకరణ ప్రక్రియలో పాల్గొన్న రైతుల ఖాతాలలో %మీరా% ప్రకారం నిధులు జమ కావడం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తోంది. ఈ కార్యక్రమంలో డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, ఐకెపి సురేందర్, %ఎఎ% శ్రీకాంత్, తహసిల్దార్, జనార్ధన్, ఎంపిడిఓ, పంచాయితి సెక్రటరి, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుంది.

**సూర్య పెద్ద కొడప్గల్**

దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య తరగతి గదులలో నిర్మితమవుతుందని జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు అన్నారు. మంగళవారం పెద్ద కొడంగల్ ఉన్నత పాఠశాలకు మంజూరైన మూడు నూతన తరగతి గదులను, సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ముందుకెళ్లాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. జుక్కల్ నియోజకవర్గం విద్యాపరంగా బాగా వెనుకబడి ఉందని దీని కొరకు నేను నా టీం ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో సిబ్బంది మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి మరియు చిప్ప మోహన్ మాట్లాడుతూ 54 లక్షల పిఎం శ్రీ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు అలాగే పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు లేవని పెద్ద కొడప గల్ మండలానికి నూతనంగా జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, మండల అభివృద్ధి అధికారి అభినవ్ చందర్, మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డి, శామప్ప, బసవరాజ్ దేశాయ్, మల్లప్ప పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

అన్నారు, ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానన్నారు. తాండూర్ లోని అతి పురాతన ఆలయమైన త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధి కోసం 75 లక్షలతో ప్రతిపాదనలు పంపించినట్టు ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు.అనంతరం తాండూర్ గ్రామంలోని త్రిలింగేశ్వర ఆలయంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, నాగిరెడ్డిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో లలిత కుమారి , ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సురేందర్ గౌడ్, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్, ఆరిఫ్,నాయకులు, బాల్ రెడ్డి, షాహిద్, మురళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య ఇందూరు**

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వారి సేవలు ఎందరికో స్ఫూర్తి,కన్నీళ్ళను తెప్పించిన సేవలు నేడు ప్రతి మనసు చలించేలా మానవత్వంతో నడిచేలా చేసారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలకి ముఖ్య అతిథిగా హాజరైన నూడా ఛైర్మన్ కేశవేణు పాగొన్నారు.మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలను రాజీవ్ గాంధీ ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూడా ఛైర్మన్ కేశవేణు మరియు యూవి ఫౌండేషన్ ఫౌండర్ సృజన్,గైని గంగారాం, సుజాత సుర్యరాజ్,లక్కంపల్లి సంజీవరావు వాల బాలకిషన్ పాల్గోని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూడా ఛైర్మన్ కేశవేణు మాట్లాడుతూ నిరంతర నిర్విరామ నిస్వార్థ నిష్కలంక సేవలతో సమాజాన్ని జాగృతం చేస్తున్న ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షులు సాయిబాబు సారథ్యం వారి సేవలు నిరూపమానమని అన్నారు.అలాగే ఇందూరు యువత మెదలైన సందర్భంలో మెదటి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భ ప్రస్థానాన్ని దగ్గర నుంచి చూసానని అప్పటినుండి ఇప్పటిదాకా నిరంతరంగా నిరుపమానంగా సాగుతున్న ఇందూరు యువత సేవలు అనన్యం అసామాన్యం అని 14 సంవత్సరాలుగా నిత్యం ఆకలి గున్న కడుపులకి అన్నాన్ని అందిస్తూ ఆకలిని తీర్చడం అనితర సాధ్యమన్నారు. ఈ



కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారులు గైని గంగారం మాట్లాడుతూ ఇందూరు యువత సేవా ప్రస్థానంలో 14 ఏండ్లుగా తాను భాగస్వామినై ఉండటం ఆనందంగా ఉందన్నారు.విరి సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అలాగే యూవి ఫౌండేషన్ ఫౌండర్ సృజన్ మాట్లాడుతూ ఇందూరు యువత చేసే సేవల్లో అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు చేయడం సాయి యొక్క హృదయ సంస్కారానికి గొప్ప గుర్తింపు అన్నారు. ఎవరు పట్టించుకోకుండా దీనావస్థలో ఎక్కడో పడి ఉండి సమాజం చీదరించుకుంటున్నటువంటి అభాగ్యులు ఎవరికి తెలియకుండా మరణించినప్పుడు వారి శవాలని దూరం నుంచి కూడా చూడ్డానికి ఇష్టపడని సమాజం అలాంటి సందర్భాలలో అనాధ శవాలకి అంతమ సంస్కారాలు నిర్వహించడం అనన్య సామాన్యమన్నారు. అంతే కాకుండా చనిపోయిన వారందరినీ గుర్తు చేసుకుంటూ కాశీలో వారికి పిండ ప్రదానం చేయడం వారికి తలనీలాలు సమర్పించుకోవడం ఒక కొడుకు తన బాధ్యతను సాయిబాబు మరియు అతని మిత్రులు చేయడం అనేది ఎవరికి సాధ్యం కానీ సేవలని అన్నారు ఇలాంటి కార్యక్రమాలకి తనవంతు సహకారం అందిస్తానన్నారు.ఈ సందర్భంగా ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ... తాను చనిపోయేంతవరకు ఈ సేవలను ఇలాగే ఇంకా ఉధృతంగా కొనసాగిస్తానన్నారు ఒకవేళ తాను ఈ సేవా మార్గంలో ఎప్పుడైనా మరణిస్తే తనమీద జాతీయ జెండాను కప్పాలని ఉద్విగ్నంగా కోరారు. దీనికి రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా అందరూ లేచి నిలబడి సైన్యాభినందించారు. ఆయన మాట్లాడుతున్నంతసేపు ప్రతి ఒక్కరు కన్నిరును కార్చారు మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అలాగే లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి ద్వారా సేవా కార్యక్రమాలు కోనసాగించేలా జి.ఆర్ సుజాత సుర్యరాజ్ ఆర్థిక సహకారం అందచేశారు.వివిధ పాఠశాలలైన విశ్వవికాస్ హైస్కూల్,కిట్స్ ఫ్యూచర్ స్కూల్, హోలిమేరిహైస్కూల్,శ్రీ నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత ప్రతినిధులు మద్ది గంగాధర్,చందా జగన్ మోహన్,దర్శనం రాజు,డా.కాసర్ల నరేష్ రావ్,రాజేష్ శర్మ, సూజాత రెడ్డి, పుష్పవతి,బోధ హన్మండ్లు,రాజు, శ్రీలత మరియు ఎస్.ఎస్.ఆర్ జూనియర్ కాలేజ్, యూ.వి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, సత్య వొకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గోన్నారు.

# కిసాన్ నగర్ లో కంటి వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం జరిగింది. ఆర్మూర్ లయన్స్ ఆస్పత్రి వైద్యాధికారి కంటి వైద్యాధికారి డాక్టర్ పుణ్యా రాజు 40 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, కార్యదర్శి జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, ప్రముఖ కవి, రచయిత కంకణాల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ యాంటీ మైక్రోబియల్ పై అవగాహన ర్యాలీ

**సూర్య రెంజల్**




ప్రజలు అనవసరంగా యాంటీబయాటిక్ మందులు వాడుతూ ప్రమాదాల బారిన పడవద్దు వైద్య అధికారిని సహిస్తా పిర్దోస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వరల్డ్ యాంటీ మైక్రోబియల్ పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలు అనవసరంగా యాంటీబయాటిక్ మందులు వాడుతూ ప్రమాదాల బారిన పడవద్దు అని, వైద్య అధికారుల సూచనల మేరకే మందులను వాడాలని సూచించారు. ఈనెల 24వ తేదీ నుండి మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి ప్రమోదిత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్, సూపర్వైజర్ మాలంబి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన

**సూర్య- నవీపేట్**



డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల నవోదయ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలో సోషల్ హెల్త్ వర్కర్ ఓడ్డే రవి మంగళవారం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న జరుపుకుంటామని, హెచ్ఐవి, ఎయిడ్స్ మహమ్మారి నివారణ మరియు సంరక్షణకు సంబంధించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చిన్నచూపు చూడకుండా మద్దతుగా నిలవాలని కోరినారు జాతీయ ఎయిడ్స్ డే పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుదర్శన నరసింహ హెూమం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు, సుద ర్శన నరసింహ హెూమ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందర్శనతోడగా మారింది.కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట్, నిజామాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హెూమంలో పాల్గొని స్వామివారి ఆశీ ర్వాదా లను పొందారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి పర్యవేక్షించగా, ఈవో ప్రభురాంచంద్రం, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని కమిటీ సభ్యులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలో మండల కేంద్రానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు రూ4,99,500 వ్యవధి గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంజూరు అయిన చెక్కులను పార్టీ నాయకులు బాధితుల కుటుంబాలకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్,తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు, పేద,సామాన్య, ప్రజలకు అనారోగ్యంతో హసూపత్రిలో చేరిన పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పేద కుటుంబాలకు లబ్దిచేకూరేల మెరుగైన వైద్యం అందించేందుకు వెసులుబాటు కల్పిస్తుందని వారు తెలిపారు.ఈ పథకం పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని వారు తెలిపారు .లబ్ధిపొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, మొహమ్మద్ యునుస్ కుందరం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్,ఉపాధ్యక్షుడు పిపెర వివేక్, పిప్పెర సాయి చరణ్ తేజ, పుప్పాల విద్యా సాగర్, సయ్యద్ మాజారోద్దీన్, దివాన్ వెంకటేష్,దోన్ పాల్ సాయన్న, పిట్ల దయాకర్, జక్క పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిక్షనరీలు పంపిణీ

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం కిసాన్ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం డిక్షనరీలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, జోనల్ చైర్మన్ జ్ఞానసాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్, ఉపాధ్యాయులు సాయన్న, దివ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్వాధర్ గృహాన్ని పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా, బోధన్ పట్టణం లోని స్వాధర్ గృహంను మంగళవారం సబ్ కలెక్టర్ వికాస్ మహాతో జిల్లా సంక్షేమ అధికారి, సీడీపీఓ బృందంతో కలిసి సందర్శించారు. కేంద్రం యొక్క మొత్తం నిర్వహణ, సేవలు, లబ్ధిదారుల పునరావాస ప్రక్రియలను సమీక్షించారు.ఈ సందర్శన సందర్భంగా అధికారులు లబ్ధిదారుల రికార్డులు, కొనసాగుతున్న పునరావాస కేసులను పరిశీలించి, నివాసితుల వసతి పరిస్థితులు, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అదేవిధంగా కౌన్సిలింగ్ సేవలు, వృత్తి శిక్షణ, ఆరోగ్య, పోషకాల సహాయంపై సమగ్రంగా పరిశీలించారు. అధికారులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. తక్షణ మెరుగుదలకు అవసరమైన సూచనలు జారీ చేసి, డాక్యుమెంటేషన్, ఫాలోఅప్, ల్కెన్ డిపార్ట్మెంట్లతో సమన్వయం మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

## బాల్కొండ కేజిబివి విద్యార్థులు ఖో ఖో కు ఎంపిక

**సూర్య బాల్కొండ**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూనియర్స్ ఖో ఖో U-17 బాలికల విభాగంలో వన్ డే టోర్నమెంట్ తేదీ 17.11.2025 నాడు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది,ఈ టోర్నమెంట్ లో KGBV బాల్కొండ జట్టు మొదటి స్థానంలో నిలిచిందిలి లి.గీతా కాన్వెంట్ స్కూలు నందిపేట్ లో 18.11.2025 నుండి 27.11.2025 వరకు నిర్వహించనున్న ఖోఖో క్యాంపు లో మైథిలి ,శ్రీ వర్ష , నవశ్రీ , గంగోత్రి పాల్గొంటారు.

# మాదక ద్రవ్యాల పై మున్సిపల్ మేనేజర్ వాసంతి ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన

**- ప్రతిజ్ఞ చేసిన డాక్రా మహిళలు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది**

**సూర్య ఎల్లారెడ్డి**

మాదక ద్రవ్యాల నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ పరివర్తన' కార్యక్రమం భాగంగా, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ మున్సిపల్ మేనేజర్ వాసంతి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిఒచారు. ఈ కార్యక్రమంలో డాక్రా మహిళా సంఘాల సభ్యులు,, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక మహిళలు విస్తృతంగా పాల్గొన్నారు.మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధిం చేందుకు, యువతను వాటి నుంచి దూరంగా ఉంచేందుకు, సమాజంలో అవగాహన పెంచేందుకు అందరూ కలిసి 2025 మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ వాసంతి



మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయని,యువత భవిష్యత్తును చీకటి వైపు నడుపుతున్నాయని, అన్నారు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోనీ ప్రతి ఇంటి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపల్ వాసంతి మేనేజర్ మాట్లాడుతూ సమాజం మాదక ద్రవ్యాల నుంచి బయటపడాలంటే ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలి. మున్సిపాలిటీ స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు, అవగాహన శిబిరాలు కొనసాగుతాయి అని తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, సంఘాల ప్రతినిధులు అందరికీ సర్కారు అందజేసిన ప్రతిజ్ఞ పత్రాలను అందించి, ప్రజల్లో వ్యసనాల ప్రమాదాలపై ప్రచారం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ వార్డు ఇన్చార్జి లు , అంజయ్య కాశీరాం, స్వామి, సుజాత, సూర్య వర్ధన్, కంప్యూటర్ ఆపరేటర్లు, ప్రదీప్, నాయిని అజయ్, శ్రీకాంత్, జ్యోతి, తోపాటు మెప్మా ఆర్పీలు, కిరణ్, సోనీ సింగ్, భవాని, స్వర్ణలత, తో పాటు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## జపాన్ నుంచి తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలం

**- బిజెపి నాయకులు, ప్రముఖ శాస్త్రవేత్త డా. పైడి ఎల్లారెడ్డి వారం రోజులపాటు జపాన్ లో పర్యటన...ఫలితం**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలోని ఈ హబ్ సెంటర్ ను జపాన్ బృందం సందర్శించాలని కోరినట్లు ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ పైడి ఎల్లారెడ్డి తెలిపారు. వారం రోజులపాటు జపాన్ దేశంలో పర్యటించినట్లు తెలిపారు. తెలంగాణలో ఐటీ, టెక్నాలజీ వంటి రంగాలలో పెద్ద ఎత్తున సహకారం ఉంటుందని తెలిపారు. ప్రపంచ మార్కెట్లో భారత్ లో పెట్టుబడు లు పెట్టడానికి పెద్ద ఎత్తున దిగ్గజ కంపెనీలు యోచిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన పెట్టుబడులు పెట్టేందు కు ఎంతో అనుకూలంగా ఉన్నట్లు జపాన్ బృందానికి వివరించినట్లు పైడి ఎల్లారెడ్డి తెలిపారు. పెట్టుబడులు పెట్టడం వల్ల భారత్, జపాన్ ప్రాంతాల మధ్య శాస్త్ర సాంకేతిక శ్రామిక శక్తి మార్పిడితో అటు జపాన్, భారత సంబంధాలు మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఐ చికెన్ లో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టయోటా మోటార్ కంపెనీ కేంద్ర కార్యాలయానికి ప్రధాన నిలయం అని అన్నారు. జపాన్ దేశంలో అత్యంత ధనిక రాష్ట్రాల్లో ఒకటిగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఇదే కి ఓమురి మాట్లాడుతూ వారి ప్రాంతంలో డాక్టర్ పైడి ఎల్లారెడ్డి వారి ప్రాంతంలో చేస్తున్న విశేష సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. అనంతరం పైడి ఎల్లారెడ్డి మీ అసెంబ్లీ చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి గౌరవించీనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆతు చూసి సవాడ డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ డివిజన్, అతి సూచి సవాడ, ఫర్ఫెక్ట్ ఆల్ గవర్నమెంట్ ఆఫ్ జపాన్ ఆ ఈచి, కరో కవసీమ చైర్పర్సన్ ఐ చీఫ్ ఫర్ఫెక్ట్ వల్, జపాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు జిందం నవనీత రూ.18,000, కొమ్ముల రాజారెడ్డి రూ.21,000, కాలేరి సోనీ కి రూ.11,500, బైండ్ల అలేఖ్య రూ.15,000, కుటాడి రాణి రూ.54,000, పూజారి గంగాధర్ రూ.30,000, ఇబుది సంధ్య రూ.29,000, ముప్పిడి స్వామీ రూ.51,000 లకు చెక్కులను పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,డిసిసి డెలిగేట్ తక్కురి దేవేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,బోనగిరి లక్ష్మణ్,సుంకరి విజయ్ కుమార్,మారుపాక నరేష్,తక్కూరి రాజశేఖర్,ఆవారి సత్యం,బండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలపై స్వయంగా లబ్ధిదారులను కలిసి పనుల విషయంలో ఆరా తీసిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రం లోని శాబ్దీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చింతల సుమలత శ్రీనివాస్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.కలెక్టర్ ఇంటి నిర్మాణ పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకుంటూ పనులు ఎలా కొనసాగుతున్నాయి,బ్యాంక్ నుండి ఎంత రుణం పొందారు,ఇప్పటి వరకు ఎంత వ్యయం చేశారు,ఇసుక సరఫరా పరిస్థితి,నిర్మాణానికి అవసరమైన ఇతర సౌకర్యాల లభ్యత వంటి విషయాలను తెలుసుకున్నారు.త్వరితగతిన పని పూర్తి చేసి, అర్హులైన ప్రతి కుటుంబం తమ స్వగృహంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లబ్ధి దారు సుమలత మాట్లాడుతూ 2 లక్షలు రుణం తీసుకోవడం జరిగిందనీ, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, స్లాబ్ వేయడం జరిగిందనీ, పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిధంగాసంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఉద్దేశించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించారా,ప్రస్తుతం ఉన్న నిర్మాణ టార్గెట్ ఎంత, మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య ఎంత,క్యాన్సల్ చేసిన ఇళ్ల వివరాలు, కారణాలు,మార్క్ వుట్ చేసిన ఇళ్ల సంఖ్య,మార్క్ వుట్ అయిన వాటిలో ఇంకా నిర్మాణం ప్రారంభం కానివి ఎన్ని అనే అంశాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అర్హత గల కుటుంబం ప్రయోజనం పొందేలా పారదర్శకంగా, వేగవంతంగా పనులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, ఎంపిడిఓ,ఎంపీఓ, పంచాయితి సెక్రటరి, తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నేడు కవి సమ్మేళనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా గ్రంథాలయంలో తేదీ 19 న బుధవారం రోజు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని కవులు పుస్తక ప్రాముఖ్యత అంశంపై కవితలు చదవాలని మధ్యాహ్నం రెండు గంటలకు ఈ కవి సమ్మేళన కార్యక్రమం జిల్లా గ్రంథాలయంలో ప్రారంభమవుతుందని జిల్లాలోని కవులు పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి గఫూర్ శిక్షక్ రుద్రంగి రమేష్ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని అన్నారు. అవకాశాన్ని కామారెడ్డి జిల్లా ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కోరారు.

## గణిత అధ్యాపకుడిగా దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పార్ట్ టైం ప్రాతిపాదికన విద్యార్థులకు గణితం బోధించేందుకు అధ్యాపకుడు అవసరం ఉందని, కళాశాల ప్రిన్సిపాల్ రఘు చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 20వ తేదీ లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, సెలెక్ట్ అయిన అధ్యాపకుడికి 24 వేల 500 వేతనం ఇవ్వడం జరుగుతుందని, అభ్యర్థులు ఎంఎస్సీ మ్యాత్స్, బిఈడి, ఎంఈడి చేసిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు

## ప్రజావాణి ఫిర్యాదు పై విచారణ

**సూర్య- బిక్కనూర్**



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టడం జరిగిందని, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన దాసరి బాలరాజ్ కు చెందిన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన చెనుగారి బాలనరసు కబ్జా చేశారని ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ ఆదేశాల మేరకు మంగళవారం గ్రామంలో కబ్జాకు గురైన స్థలం వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. ఇరువురితో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించినట్లు చెప్పారు. స్థలానికి సంబంధించిన నివేదికను కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ నరేందర్ రెడ్డి ఉన్నారు.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చికిత్సలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం మానసిక రోగులకు, దివ్యాంగులకు ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన తొమ్మిది మందికి ఫిజియోథెరపీ చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ సాయి మాట్లాడుతూ ఫిజియోథెరపీ చేయడం వల్ల మానసిక ఉపశమనం కలుగుతుందని, ప్రతి మంగళవారం,గురువారం ఫిజియోథెరపీ చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పద్మ, ఐఆర్పి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని జంగంపల్లిలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా రామాయంపేట లయన్స్ క్లబ్, స్నేహ బంధు సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం తమ వంతుగా గ్రామాలలో ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, అవసరం ఉన్నవారికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేర్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేశ్, గ్రామ అధ్యక్షుడు కుమ్మరి నరేందర్,మోతే ప్రమీల,పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు,హరి రాము, వడ్ల సుజిత్, వడ్ల నాగేష్, డాక్టర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా కోటి దీపోత్సవ కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



కార్తీక మాస చివరి మంగళవారం సందర్భంగా బిక్కనూర్ మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధి రామేశ్వర ఆలయ ంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు నీల ఆంజనేయులు, వ్యాపారవేత్త శేనిశెట్టి రాజలింగం, నాయకులు జెపి సిద్ధా గౌడ్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడలిపై పెట్రోల్ పోసి హత్య చేసిన అత్త కు జీవిత ఖైదు 10వేలు రూపాయల జరిమానా

## - జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని 2022 జులై 17నాడు అచ్చంపేట, నిజాంసాగర్ మండలంకి చెందిన బొడ్డు శంకర్ s/o నాగప్ప, వ: 45 సంలు తన పెద్ద కూతురు కీర్తన మృతురాలు 22 అదే గ్రామానికి చెందిన కూరాటి పండరిని 2021 మే 26న ప్రేమ వివాహం చేసుకుంది. వివాహం తర్వాత మృతురాలి అత్త కూరాటి అంబవ్వ ఈ ప్రేమ వివాహం ఇష్టం లేక నిరంతరం మృతురాలీని తిడుతూ, కొడుతూ వేధిస్తూ ఉండేది. ఇట్టి బాధలు భరించలేక మృతురాలు, ఆమె భర్త పండరి హైదరాబాద్ లో కొన్ని రోజులు పని చేసుకొని జీవితం కొనసాగించారు. ఆరు నెలల తర్వాత తిరిగి గ్రామానికి వచ్చారు. 2022 జులై 17న ఉదయం 9.30 గంటలకు మృతురాలు కీర్తన పొయ్యి దగ్గర కూర్చుని ఉండగా ఆమె అత్త అంబవ్వ మృతురాలును తిడుతూ ఇంట్లో మోటార్‌సైకిల్ నుంచి పెట్రోలు తీసుకుని మృతురాలు పై చల్లి కట్టెతో నిప్పంటించి చంపడానికి ప్రయత్నించింది. మంటల్లో కాలుతున్న మృతురాలు కీర్తన బయట ఇసుకలో దొర్లి మంట ఆర్పుకుంది. తక్షణం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బాన్స్‌వాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడినుంచి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తమ కూతురును వేధించి పెట్రోలు పోసి నిప్పు పెట్టిన అత్త అంబవ్వ పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వగా, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన బొడ్డు శంకర్ పెద్ద కుమార్తె కీర్తన (మృతురాలు) నిందితురాలి కుమారుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ ప్రేమ వివాహం నిందితురాలకు ఇష్టం లేకపోవడంతో కోడలిపై తరచూ వేధింపులు కొనసాగించింది. వేధింపులు భరించలేక దంపతులు కొంతకాలం హైదరాబాద్‌లో జీవనం సాగించారు. 2022 జులై 16న నిందితురాలు పొలం పనుల పేరుతో కుమారుడిని, కోడలిని ఇంటికి రావాలని పిలిచింది. మరుసటి రోజు ఉదయం అనగా 2022 జులై 17న కుమారుడు, భర్త పొలం పనులకు వెళ్లిన తర్వాత ఈ సమయాన్ని అనుకూలంగా భావించిన నిందితురాలు, భర్త మోటార్‌సైకిల్‌కు తెచ్చిన పెట్రోల్‌ను తీసుకుని వంటగదిలో కూర్చున్న కీర్తనపై చల్లి నిప్పంటించి హత్య చేసింది. ప్రేమ వివాహంపై ఉన్న అసహనం, కుమారునికి మరో పెళ్లి చేయాలన్న దురుద్దేశంతోనే నిందితురాలు ఈ ఘోర చర్యకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇట్టి విషయములో కుటుంబ సభ్యులను, గ్రామస్తులను,చుట్టూ ప్రక్క వారిని విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తురాలు అయిన కురాటిభర్త అంబవ్వ భర్త గోపాల్ ని అరెస్టు చేసి తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ జిల్లా న్యాయమూర్తి సిహెచ్ విఆర్ఆర్ వర ప్రసాద్ నిందితురాలికి జీవిత ఖైదు మరియు 10వేలు రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ టి.రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి బాన్స్ వాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ, నిజాంసాగర్ యస్ఐ రాజు , ప్రస్తుత బాన్స్ వాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, నిజాంసాగర్ యస్ఐ శివ కుమార్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వరు రెడ్డి, సిడిఓ హెచ్. కిషన్ లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వారిని అభినందించారు.

## విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా మారాలి

**సూర్య రెంజల్**



ప్రతి ఒక్క విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా మారాలని ఎస్ఐ చంద్ర మోహన్ సూచించారు. మంగళవారం రెంజల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థుల చేత యాంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ కార్యక్ర మాన్ని విద్యార్థులు చేత చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా మారితే వారి జీవితాలు బంగారు మయంగా ఉంటాయన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల దుష్పరిణమాలు,ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పోలీసులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టపగలు చోరీ

**సూర్య- నవీపేట్**

తాళం వేసిన ఇంట్లోకి దొంగ చొరబడి బంగారం, నగదు దోచుకెళ్లిన ఘటన సోమవారం నాళేశ్వర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన గుద్దేటి నరేందర్ బిపిఎంగా విధులు నిర్వహిస్తాడు. సోమవారం బంధువులు జన్నెపల్లి గ్రామంలో అయ్యప్ప భిక్ష ఏర్పాటు చేయగా మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బిక్షకు వెళ్లగానే కాపు కాసిన గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తాలాన్ని ధ్వంసం చేసి ఇంట్లోకి చొరబడి రెండు తులాల బంగారం, 25వేల నగదును దోచుకొని వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న నరేందర్ కుమారుడు శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి, వేలిముద్రలను స్వీకరించారు. సీసీ దృశ్యాల ఆధారంగా దొంగని గుర్తించినట్లు సమాచారం. ఇదే దొంగ తుంగిని గ్రామంలో దొంగతనానికి పాల్పడ్డట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## ఇంటర్ స్టేట్ షోటోకాన్ కరాటే చాంపియన్ షిప్-2025 పోటీల్లో ఆర్కిడ్స్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**




నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణంలో JKAI అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతరాష్ట్ర షోటఖాన్ కరాటే ఛాంపియన్షిప్-2025 పోటీలలో కామారెడ్డి ఆర్కిడ్స్ హై స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థుల్లో అబిష్ , చరణీ గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాల పేరును గర్వంగా నిలబెట్టారు. అలాగే తమన్నా, జవేరియా సిల్వర్ మెడల్స్ సాధించగా వర్షిత,ఇశాంక్ సాంబశివ మెరిట్ బహుమతులను అందుకున్నారు.ఈ విజయం వెనుక పాఠశాలలో జరుగుతున్న సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో బ్లాక్ సెకండ్ DAN ట్రైనర్ సుమాంజలి పర్యవేక్షణలో విద్యార్థులు పొందిన శిక్షణ కీలక పాత్ర పోషించిందన్నారు.విద్యార్థుల ఈ అద్భుత ప్రతిభను అభినందిస్తూ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ సిహెచ్. గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,మా విద్యార్థులు చదువుతో పాటు కరాటే, యోగా, క్రీడలు తదితర రంగాల్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ పాఠశాల కీర్తిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిలబెడుతున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లు శాంపిల్ సేకరించిన ఎక్సైజ్ శాఖ అధికారులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో మంగళవారం కల్లు డిపోలో ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు శాంపిల్ ను సేకరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ తనిఖీలలో భాగంగా పట్టణంలోని కల్లు డిపోలో కల్లు శాంపిల్ సేకరించడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలో ఇప్పటివరకు మండలంలో 35 కల్లు సాంపిల్ సేకరించి అక్రమంగా అనుమతి లేని 15 కల్లు దుకాణాలను సీజ్ చేసి 1197 లీటర్ల కల్లు పారబోసి 5 గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. మండలంలో అనుమతి లేని కల్లు దుకాణాలు ఉన్న, కల్తీ కల్లు విక్రయించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్.ఐ దీపిక,హెడ్ కానిస్టేబుల్ మొహీనుద్దిన్,కానిస్టేబుల్ జాకబ్, బాలరాజు,స్వాతి, సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాల పై యువత అప్రమత్తంగా ఉండాలి

**సూర్య బాన్సువాడ రూరల్**




యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా , సైబర్ నేరాల పై అప్రమత్త ంగా ఉండాలని నసురుల్లబాద్ సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ సూచించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నసురుల్లబాద్ మండలం, నెమ్లి ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఐ రాఘ వేందర్ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి జిల్లా కళా బృందం ఇంచార్జ్ హెడ్ రామంచ తిరుపతి, శేషారావు, పిసి. సాయిలు యువత పెడదారి, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాటలు, మాటల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సీటీం సభ్యులు పిసి అనీల్, డబ్ల్యుపిసి ప్రియాంక సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930, టోల్ ఫ్రీ నెంబర్ 8712686094, అత్యవసర సమయాల్లో 100కు ఫోన్ చేయాలని, సూచించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాఘవేందర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి , తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాట్సాప్, ఫేస్ బుక్, ఇతర యాప్లు, లింకులు, ఈ మేయిల్స్ పట్ల జాగ్రత్త వహించాలని, తమ వ్యక్తిగత వివరాలు ఇతరులతో పంచుకోవద్దన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లు వైపు ఆకర్షితులైతే వచ్చే నస్టాలు, కుటుంబ సభ్యులు పడే బాధలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ దుర్గాబాయ్, ఏఎస్ఐ గంగారాం, బ్లూ క్లోట్స్ పిసి శ్రీధర్, హెచ్ జి గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఆత్మీయుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆరేపల్లి మురళి అమ్మ చనిపోవడంతో కుటుంబ సభ్యులను ,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆరెపల్లి భోజన్న కు కాలేయ సంబంధిత ఆపరేషన్ కావడంతో వారిని,ఆరేపల్లి నర్సు బాయి క్యాన్సర్ తో మరణించడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించరు.

## డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

### - బీసీ వెల్ఫేర్ అధికారిని

**సూర్య- బిక్కనూర్**



డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బిసి వెల్ఫేర్ అధికారిని సునీత చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే విద్యార్థులు తమ రాష్ట్రం పట్ల, దేశానికి సేవ చేయడానికి ముందుండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## 46వ సారి రక్త దానం చేసిన సామల సంతోష్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**




సదాశివ నగర్ మండల్ ధర్మారావుపేట గ్రామ యువకుడు సామల సంతోష్ రెడ్డి తన యొక్క కుమారుని జన్మదిన సందర్భంగా 46వ సారి రక్తదానం చేసి ఆదర్శ యువకునిగా నిలిచాడు గతంలో ఎన్నోసార్లు ప్రాణాయాపయస్థితిలో ఉన్నటువంటి వ్యక్తులకు రోగులకు రక్తదానం చేసి ఆదుకోవడం జరిగింది. ఈ విధంగా 46 సారి రక్తదానం చేసిన సామల సంతోష్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రక్తదానంలో యువత ముందు వరుసలో ఉండాలని ముందుకు రావాలని ఆపదలో ఉన్న ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని చెప్పడం జరిగింది, ఈ సందర్భంగా సామల సంతోష్ రెడ్డిని రక్తదాతల సమితి సభ్యులు బాలు జమీల్ జీవన్ వెంకటేష్ అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ఐకెపి ఏ.పీ.ఎంలు, సహకార సంఘాల మండల ఇంచార్జీలు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్లతో ఒక్కో మండలం వారీగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులను సమీక్షించారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సేకరించిన వరి ధాన్యం ఎంత, అందులో సన్నాలు ఎన్ని, దొడ్డు రకం ధాన్యం ఎంత పరిమాణంలో సేకరించారు, సేకరించిన ధాన్యానికి సంబంధించి రైతులకు బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయా అని ఆరా తీశారు. పలు కేంద్రాలలో ఇంకనూ ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ సంబంధిత మండల ఇంచార్జీలను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిపే అవకాశాలు లేనప్పుడు కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేయించారని కలెక్టర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయని వారికి వచ్చే సీజన్ నుండి కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయమని స్పష్టం చేశారు. ఇప్పటికే ధాన్యం సేకరణ పూర్తయిన చోట చాటింపు వేయించి కేంద్రాలను మూసి వేయాలని సూచిం చారు. కాగా, బిల్లుల చెల్లింపు లలో అలసత్వం వహిస్తున్న కేంద్రాల ఇంచార్జీ లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద సకాల ంలో ధాన్యం దించుకునేలా పర్యవేక్షణ జరుపు తూ, వెంటదివెంట ట్రక్ షీట్లు తెప్పించుకుని ఓ.పీ.ఎం.ఎస్ ఎంట్రీలు జరపాలని పదేపదే సూచించినప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీ శారు. కొద్దిమంది అలసత్వం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొనడం ఎంతమాత్రం సరికాదని, కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్య వైఖరిని ఉపేక్షించబోమని, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ఒకవేళ ధాన్యం సకాలంలో అన్ లోడింగ్ చేసుకోకపోతే జిల్లా అధికారుల దృష్టికి తేవాలన్నారు. కొను గోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకే ధాన్యం తరలించాలని అన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ, ఎక్కడ కూడా లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.సీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 6 గురికి జైలు శిక్షా మరియు 14 మందికి భారీ జరిమానా

**సూర్య ఇందూర్**

మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 20 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ సర్ ఆదేశానుసారం తేదీ 18న పి.ప్రసాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ముందర హాజరుపరచగా 14 మందికి ఒకరికి 10,000/- చొప్పున 1,41,000/- మొత్తం జరిమానా విధించారు.క్రింది 6 గురికి వారం రోజులు జైలు శిక్ష విధించారు.

1.మధ్య రమేష్ తండ్రి సాయిలు,వయస్సు 42 సంవత్సరాలు నివాసము బాన్సువాడ 2.షేక్ సల్మాన్ తండ్రి షేక్ కరీం వయస్సు 27 సంవత్సరాలు నివాసము ఇస్సపల్లి. 3.కుమ్మరపల్లి సాయికుమార్ తండ్రి ఉష అన్న వయస్సు 26 సంవత్సరాలు నివాసము సాంపల్లి. 4.నర్మల రాములు తండ్రి మారుతి వయస్సు 54 సంవత్సరాలు నివాసము ధర్మారం. 5.మల్కాజి అనిల్ తండ్రి ప్రహ్లాద్ వయస్సు 36 సంవత్సరాలు మామిడిపల్లి. 6.శంకర్ చౌహాన్ తండ్రిలాల వయస్సు 30 సంవత్సరాలు నివాసము ముక్కల్.

## 100% ప్యాడి పూర్తి చేస్తాం

**- ఇప్పటివరకు 6480 క్వింటాళ్ల వరి ధాన్యాన్నిరైస్ మిల్లర్లకు పంపించాం**

**ఎల్లారెడ్డి వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తాసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని అన్నాసాగర్ వద్ద కొనుగోళ్ల కేంద్రాన్ని ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మంగళవారం సందర్శించారు అనంతరం తహసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అన్నాసాగర్ పి పి సి ద్వారా ఇప్పటి వరకు 23 లారీల ద్వారా 16200 బస్తాలు 6480 క్వింటాళ్ల ధాన్యాని రైస్ మిల్లుకు పంపడం జరిగిందనీ తెలిపారు 70శాతం ప్యాడి పూర్తి కావడం జరిగిందని అతిత్వరగా 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు అలాగే 60 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని 100శాతం పూర్తి చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ఏపీఎం రామనారాయణ గౌడ్ , సి సి రమేష్ గౌడ్, వివో ఏ ఆంజనేయులు , ఏఎంసి డైరెక్టర్ గంగారెడ్డి , రైతులు పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



విద్యార్థులే దేశానికి వెన్నుముక నేటి బాలలే రేపటి పౌరులుమత్తు పానియాలకు దూరంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జిల్లా కేంద్రంలోని కళాభారతి స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవిద్యార్థులే దేశానికి వెన్నుముక నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు.యువత దేశాభివృద్ధికి పునాది , ప్రతి విద్యార్థి మత్తు పానియాలు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యక రమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాల ప్రభా వం వ్యక్తిగత జీవితంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుందని, కుటుం బం,సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో dlcc నాగ రాణి, ASP చైతన్య రెడ్డి, dwo ప్రమీల, సంబ ంధిత జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ ఎత్తున యువకులు ఈకార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## సౌత్ క్యాంపస్ లో బ్యాంక్ రుణాలపై అవగాహన

**సూర్య- బిక్కనూర్**




జాతీయ చిన్న పరిశ్రమల కార్పొరేషన్ పై భిక్కనూరు మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ క్యాంపస్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఈడిసి మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ఇస్తున్న రుణాలను విద్యార్థులు వినియోగించుకుని,ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెప్పారు. పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్, పీఎం ఈజిపి, ఎస్సీ ఎస్టీ హబ్ పథకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ కళాశాల అధ్యాపకుడు అంజయ్య, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ అసిస్టెంట్ మేనేజర్ బాలకిషన్, సి.ఎ అనిల్ కుమార్,ఈడిసి అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ సౌత్ క్యాంపస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## చేప పిల్లల విడుదల.. మత్స్యకారులకు వరం

**సూర్య బాన్సువాడ రూరల్**



మండల పరిధిలోని దేశాయిపేట్, సోమేశ్వర్ చెరువుల్లో మంగళవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో చేపపిల్లల విత్తనాలను విడుదల చేశారు. చేపల ఉత్పత్తి పెంపకానికి అనుకూలమైన వాతావరణం ఉండటంతో చెరువులలో చేప పిల్లలను వదిలినట్లు అధికారులు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారి డోలీ సింగ్ స్వయంగా కార్యక్రమానికి హాజరై చేప పిల్లల విత్తనాలను చెరువు లో వదిలారు.ఈ సందర్భంగా డోలీ సింగ్ మాట్లా డుతూ, ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతున్న దన్నారు.చెరువుల్లో చేప పిల్లల విత్తనాల విడుదలతో వచ్చే మూడు నుండి నాలుగు నెలల్లో చేపల పెరుగుదల గణనీయంగా ఉండి, స్థానిక మత్స్యకారుల ఆదా యానికి భారీగా తోడ్పడుతుందన్నారు. ప్రతి చెరువు లో నీటి నిల్వ, మట్టి నాణ్యత వంటి అంశాలను పరి శీలించి విత్తనాలను విడుదల చేయడం జరుగుతుం దని తెలిపారు.చెరువుల సంరక్షణలో గ్రామ పంచాయ తీలు, మత్స్యకార సంఘాలు చురుకుగా వ్యవహరిం చాలని ఆయన సూచించారు.చేపల పెంపకం సక్ర మంగా సాగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మంచి మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల సాయిలు, స్థానిక మత్స్యకార సంఘం నాయకులు రమేష్,నర్సింలు,మత్స్యశాఖ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా పేరుతో మోసం చేస్తే కఠిన చర్యలు

**-సర్కిల్ ఇన్స్పెక్టర్**

**సూర్య- బిక్కనూర్**




లక్కీ డ్రా పేరుతో గ్రామాలలో ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం రాజంపేట మండలంలోని బసన్న పల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజు అనే వ్యక్తి ఇటీవల తన పది గుంటల వ్యవసాయ భూమి విక్రయానికి 500 రూపాయల చొప్పున చెల్లించాలని, లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి 10 గుంటల భూమి అమ్మడానికి 500 టోకెన్ ల్యాండ్ సేల్ లక్కీ డ్రా పేరుతో ఒక్కో వ్యక్తి ద్వారా పదివేల చొప్పున 5 వందల మంది వద్ద డబ్బులు వసూలు చేయాలని ఉద్దేశంతో కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయడంతో నలుగురు వ్యక్తులు పదివేల చొప్పున ఫోన్ పే చేసినట్లు సీఐ వివరించారు. చట్టవిరుద్ధంగా లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తున్నందుకు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా సర్కిల్ పరిధిలో అక్రమంగా లక్కీ డ్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి పై మూడు మండలాల ఎంపిడిఓ లతో సమీక్ష సమావేశం.మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మూడు మండలాలైన మాచిరెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట్ ఎంపిడిఓ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతి పై ఆరా తీశారు.ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకొని వంద శాతం ఇంటి నిర్మాణ పనుల లక్ష్యాలను చేరుకోవాలని, ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ దశలో ఉన్న వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాల న్నారు.ప్రతీ రోజూ మూడు మండలాలతో రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు.మాచిరెడ్డీ మొత్తం 345 మంజూరై మర్కావుట్ కాగా అందులో 200 ఇళ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, లింగం పెట్ 519 కి మంజూరు కాగా 397 ప్రారంభించి 310 పురోగతిలో ఉన్నాయని, అలాగే నాగిరెడ్డి మండలం లో 323 మంజూరులో 246 ప్రారంభించి 177 ప్రోగ్రెస్ లో ఉన్నాయని తెలిపారు పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని ఆన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

దర్పల్లి మండలం దమ్మన్నపేట్ గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేంద్రం ద్వారా మిల్లులకు ధాన్యం తరలింపు విషయంలో ఒకింత జాప్యం జరుగుతోందని కలెక్టర్ దృష్టికి రాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ దమ్మన్నపేట కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో కేంద్రం నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. ఇప్పటివరకు రైతుల నుండి సేకరించిన ధాన్యం ఎంత, ఇంకా ఎంత ధాన్యం సేకరించాల్సి ఉంది అని ఆరా తీశారు. ఇప్పటికే 13 లోడ్ల లారీల ధాన్యం పంపించామని, మరో ఐదు లారీల వరకు వడ్లు సిద్ధంగా ఉన్నాయని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమా



చారం అందించినప్పటికీ రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు కోసం లారీలు పంపడం లేదని తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ట్రాన్స్ పోర్ట్ కంట్రాక్టర్ ను అప్పటికప్పుడు సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి లారీలు పంపకపోవడానికి గల కారణం ఏమిటని నిలదీశారు. తక్షణమే సరిపడా లారీలు కొనుగోలు కేంద్రానికి పంపాలని ఆదేశించారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే చర్యలకు పాల్పడితే ఒప్పందం రద్దు చేస్తామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, నిర్దేశిత మిల్లులకు పంపాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం వెంటవెంటనే అన్ లోడింగ్ జరగాలని, ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకుని వేగంగా ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులలో జాప్యం జరగడానికి వీలు లేదని అన్నారు. మరో వారం రోజుల పాటు కష్టపడితే ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తవుతుందని, ఈ దిశగా అధికారులు, సిబ్బంది అందరూ చొరవ చూపాలని సూచించారు. కలెక్టర్ వెంట ధర్పల్లి తహసిల్దార్ శాంతా, స్థానిక అధికారులు ఉన్నారు.

## ఈ నెల 27న జరిగే బీడీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్యుల సమావేశంలో చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడాడు. ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరిగే బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు ప్యాకర్స్ కు చాటన్ బట్టి వాలా టేకేదారులకు అందరికీ విజ్ఞప్తి చేశారు ఈ మహాసభలకు బీడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమగారు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. బీడీ యూనియన్ మహాసభలు జరిగి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఇప్పటికీ బీడీ యూనియన్ అభివృద్ధి చెందిందని కార్మికుల సమస్యల మీద వారు ఎదుర్కొంటున్న కంపెనీల యొక్క వేధింపుల పైన అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ప్రధానంగా దేశాయి బీడీ కంపెనీ అట్లాగే శివాజీ టెలిఫోన్ ల%శీ%గర్ బీడి కార్మికుల సమస్యల మీద ప్యాకర్స్ టేకేదార్ సమస్యల మీద సంఘం పని చేసిందని తెలియజేశారు. రాబోయే మూడు సంవత్సరాల కోసం ఈ మహాసభల్లో దిశా నిర్దేశం చేసుకోవాల్సి ఉంటుందని బీడి కార్మికుల పట్ల ప్రభుత్వ విధానాలు కంపెనీల దోపిడీ పైన పోరాటాలు ఇంకా ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఆకుపైన తంబాకు పైన 28 శాతం జీఎస్టీ విధించిందో దాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీడీ యూనియన్ జిల్లా నాయకులు కర్రల సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవజాత శిశు వారోత్సవాలు వేడుకలు పాల్గొన్న జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మంగళవారం రోజున మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ,.డాక్టర్ రవీందర్ గౌడ్ ఆర్ఎంవో డాక్టర్ యాదగిరి ఆర్ఎంవో, డాక్టర్ శ్రీశైలం ఎన్ ఎన్ ఎఫ్ ఛైర్పర్సన్ , డాక్టర్ డాక్టర్ కళ్యాణి శ్రీనివాస్ హెచ్ ఓ డి పీడియాట్రిషన్ విభాగం డాక్టర్గారి ఆధ్వర్యంలో.. నవజాత శిశు వారోత్సవాలు ఈనెల 15 నుండి 21 వరకు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున జిల్లాస్థాయిలో ప్రాథమిక మంగళవారం రోజునఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్లు మెడికల్ కాలేజీ విద్యార్థిని విద్యార్థినిలకు.. ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం సంబంధిత శిక్షకుల చేత జిజిహెచ్. కామారెడ్డిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవజాత శిశువుని పుట్టిన వెంటనే సంరక్షించే పద్ధతులను, పుట్టిన వెంటనే నవజాత శిశువుకు తల్లిపాలు ఇచ్చే విధానము మరియు తల్లిపాల ప్రాముఖ్యతను అలాగే కంగారు మదర్ కేర్ విధానమును శిక్షకులు డాక్టర్ డాక్టర్ లింగారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రవణ్,డాక్టర్. హిమజ, డాక్టర్ మౌనిక) అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణ తీసుకున్న మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్ సిబ్బంది.. సంబంధిత సబ్ సెంటర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయిలో ఏఎన్ఎం లకు.. ఆశాలకు ప్రాథమిక ఆరోగ్య స్థాయిలో అవగాహన కల్పించబడును.



## మాలల మహాసభ ను విజయవంతం చేయండి

**- జిల్లా అధ్యక్షుడు చొక్కాం దేవదాసు**

**ఆర్మూర్ ప్రతినిధి, సూర్య**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చొక్కా దేవదాసు పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆర్మూర్ డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడు మాదరి రాజన్న ఆధ్వర్యంలో రణభేరి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు దేవదాసు, ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపిరికల్ డాటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చేవెళ్ల డిక్లరేషన్ కు కట్టుబడి ప్రస్తుత ఎస్సీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచి దళితులకు న్యాయం చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేసి వారి ఉన్నత విద్యకు సహకరించాలని డిమాండ్ చేశారు. మాల సామాజిక వర్గానికి మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులతో అభివృద్ధి కోసం కట్టుబడి ఉండాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు మా దారి రాజన్న మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని, జిల్లా స్థాయిలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు విడుదల చేసి బాటలు వేయాలన్నారు. ఆర్మూర్ పరిసర ప్రాంతాల్లోని మాల సామాజిక వర్గం అంత పెద్ద ఎత్తున సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శెట్టిపల్లి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భూమయ్య, పింజ పెద్ద భోజన్న, జిల్లా కార్యదర్శి మక్కం గంగాధర్, పులి ముత్తన్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి మూగ ప్రభాకర్, రాజు, విజయరావు, దయాకర్, రమేష్, రాజారాం,దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి రైతులు తమ పత్తి ని సీసీఐ కేంద్రాలకు తీసుకురావాలి

**- జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తమ నిరవధిక బంద్ విరమణ**

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో పత్తి కొనుగోలు సంబంధ అంశాల పరిష్కారానికి మంగళవారం కీలకంగా సమావేశం జరిగింది. సీసీఐ సీఎండీ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జిన్నింగ్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు విన్నారు. హామీలను త్వరితగతిన నెరవేర్చుతామని స్పష్టంగా తెలియజేశారు. దీంతో జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తమ నిరవధిక బంద్‌ను విరమించుకున్నారని అన్నారు. అందువల్ల రైతులు రేపటి నుండి సీసీఐ కొనుగోలు కేంద్రాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పత్తిని తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. పత్తి దిగుబడి ఎక్కువ వచ్చినా రైతులు దిగులు చెందవద్దు %-% కలెక్టర్ సూచనరైతులలో కొందరు పత్తి దిగుబడి ఎక్కువగా రావడం వల్ల క్రాప్ బుకింగ్‌లో సమస్యలు వస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, జిల్లాకలెక్టర్ ముఖ్య సూచనలు చేశారు. మీ పత్తి పంట దిగుబడి అధికంగా వచ్చినప్పుడు వెంటనే సంబంధిత గ్రామంలోని వ్యవసాయఏఈఓ విస్తరణ అధికారి ఏఈఓను సంప్రదించాలన్నారు. ఏఈఓ మీ తాజా దిగుబడిని క్రాప్ బుకింగ్‌లో ఆన్లైన్ లో నమోదు చేసి ధృవీకరిస్తారన్నారు. ధృవీకరణ పూర్తయిన తర్వాత రైతులు నేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తి అమ్ముకోవచ్చునని ప్రతి రైతు తమ అసలు దిగుబడి వివరాలను ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమే పత్తి రైతులందరూ గమనించగలరు కోరుచున్నాము.

## ఎంపీటీసీ ,జెడ్పీటీసీ , ఎన్నికల కన్నా....ముందే మోగనున్న సర్పంచి ఎన్నికల గంట.!

**- ఆశావాహుల్లో చిగురిస్తున్న ఆశలు.**

**సూర్య కామారెడ్డి టౌన్**




జూబ్లీహిల్స్ ఎన్నికల తరువాత ఫలితాన్ని బట్టి కాంగ్రెస్ అడుగులు వేస్తున్న సందర్భంలో 17వ తేదీన క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు సారంగా మొదటగా గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఆ తరువాతనే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తామని క్యాబినెట్ తీర్మానం చేయడం జరిగింది, తొందరలోనే గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూలు రానున్నదని త్వరలో సర్పంచి ఎన్నికలు నిర్వహిస్తామని, ప్రభుత్వం తేటతెల్లం చేసింది , ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికలకు సిద్ధం కావాలని చెప్పకనే చెప్పినట్టు తెలుస్తుంది... ఎన్నికలు ఎప్పుడు అంటూ ఎదురుచూస్తున్నటువంటి కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో పాటు కొందరికి భయాందోళన కూడా ముందట ఉన్నాయి ఆర్థికంగా నేలతో ఒప్పుకోవడం పార్టీల సపోర్టు ఏ విధంగా ఉంటుందోనని ఎవరికి మద్దతు తెలియజేస్తాయి అని తర్జనభజనలో కొందరు. రానున్న డిసెంబర్లో ఎలక్షన్ల నోటిఫికేషన్ ఎన్నికల తంతు డిసెంబర్ 31 లో మొత్తం ముగించి కొత్త సంవత్సరంలో నూతన పాలకవర్గం ఏర్పడే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.

# పొగమంచులో రాత్రి ప్రయాణాలకు దూరంగా ఉండండి

**- జిల్లా ఎస్పీ హెచ్చరిక - తీవ్రమైన పొగమంచు నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగాఉండాలి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్య ంలో, రాత్రి మరియు తెల్లవారుజామున అత్యవసర మైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రజలకు సూచించారు. తక్కువ వీక్షణ సామర్థ్యం కారణంగా ఎదురు వాహనాలు, పాదచారులు, రహదారి మార్గాలు స్పష్టంగా కనిపిం చక ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని తెలిపారు. పొగమంచు సమయంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరిస్తూ, ప్రజలు వీలైతే ఈ సమయాల్లో ప్రయాణాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండడం, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం అత్యంత కీలకమని తెలిపారు. పొగమంచు వున్న సమయంలో డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు. వాహనాలను నిదానంగా, శ్రద్ధగా నడపాలి. హెడ్‌లైట్లు లో బీమ్‌లో ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా ఫాగ్ లైట్లను ఉపయోగించాలి. “ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం మా ప్రధాన లక్ష్యం. అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి జాగ్రత్తగా ప్రయాణించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించండి” అని ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలకు సూచించారు.

